# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.27-12-2025** శనివారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ మెయిన్ ఆఫీసు నందు గల కొత్త బిల్డింగ్ మీటింగు హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 24-12-2025.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/270- ది.29-11-2025 శనివారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/271- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ లోని బైపాస్ రోడ్డు నుండి లేబర్ కాలనీకి వెళ్ళే రోడ్డు కచ్చా రోడ్డు అయ్యి సైడ్ డ్రైన్లు లేనందున వర్షం వచ్చినపుడు నీరు నిలిచి వాహనదారులకు మరియు పాదచారులకు ఇబ్బందికరంగా ఉందని, గౌరవ 44వ డివిజన్ కార్పొరేటర్ గారు రోడ్డు మరియు డ్రైన్ వేయవలసినదిగా కోరియున్నారు. సదరు కచ్చా రోడ్డు నందు CC రోడ్డు మరియు డ్రైన్ నిర్మించవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించారు. కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.35,90,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount **Rs.** in **Lakhs** |
|---|---|---|
| 1 | బైపాస్ రోడ్డు నుండి లేబర్ కాలనీకి వెళ్ళే రోడ్డు నందు CC డ్రైన్ మరియు రోడ్డు నిర్మించుట గురించి. | 35.90 |
| | మొత్తము | 35.90 |

అంచనా విలువ రూ.35,90,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-113954/2025)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.226, తేది.29-11-2025 నందు వాయిదా వేయడమైనది)***

3/272- శ్రీ M.గురవా రెడ్డి గారు తన అర్జీ నందు తన తల్లి గారైన శ్రీమతి M. పుల్లారత్నం, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., కోడ్ నెం.6673 వారు విజయవాడ నగరపాలక సంస్థలో సర్కిల్-III ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది.13-02-2024 న మరణించినారని తన కుమారునికి రావలసిన డెత్ బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీమతి M. పుల్లారత్నం, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్., వారు సర్కిల్-III ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది.13-02-2024న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము 2) ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ 3) నోటరీ అఫిడవిట్స్ మొదలగు సర్టిఫికెట్స్ అన్నీ శ్రీ M.గురవా రెడ్డి గారు వారి అర్జీతో పాటు సంబంధిత AE గారి ద్వారా సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది.19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees ది:25-11-1993నకు ముందు అపాయింట్ కాబడిన యెడల మరియు వారు సర్వీసులో ఉండి చనిపోయిన దిగువ పేర్కొన్న మరణ లాభములు చెల్లించుటకు సదరు జి.ఓ. నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది. 22-06-2019న జి.ఓ. ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

| | | |
|---|---|---|
| మట్టిఖర్చులు | - | రూ. 15,000/- |
| ఎక్స్ గ్రేషియా | - | రూ.2,00,000/- |

సదరు మరణించిన ఉద్యోగి ది:01-04-1992 న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది (అనగా ది:25-11-1993కు పూర్వము) కావున సదరు జి.ఓ. ప్రకారము పైన తెలిపిన మరణ లాభములు మరణించిన శ్రీమతి M. పుల్లారత్నం, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ కుమారుడు అయిన శ్రీ M. గురవా రెడ్డి గారికి చెల్లించుటకుగాను పరిశీలనార్ధము ఉంచడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/-లు మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/-లు వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) లేటు శ్రీమతి M. పుల్లారత్నం, టైమ్ స్కేల్ యన్.యం.ఆర్ వారి కుమారుడు అయిన శ్రీ M.గురవా రెడ్డి గారికి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-117439/2025 E.No.109721)

4/273- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వెహికల్ డిపో నందు అవుట్ సోర్సింగ్ డ్రైవరు (APCOS) గా పనిచేయుచున్న శ్రీ అల్లూరి రామకృష్ణ, APCOS ID:105266057 వారు ది.04-10-2025న అనారోగ్యము కారణముగా మరణించినారు.

శ్రీమతి అల్లూరి వెంకట తిరుపతమ్మ, W/o.అల్లూరి రామకృష్ణ గారు తన భర్త విజయవాడ నగరపాలక సంస్థ, వెహికల్ డిపో నందు అవుట్ సోర్సింగ్ డ్రైవరు గా పనిచేయుచూ అనారోగ్య కారణముగా మరణించినారు, తమకు ఇద్దరు కుమార్తెలు కలరని తెలుపుచూ, మానవతా దృక్పధంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.2,00,000/-లు మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 FINANCE (HR.I-Plg. & Policy) Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణించిన రూ.2,00,000/- లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు.

కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వులు ప్రకారము రూ.2,00,000/లు (రెండు లక్షలు రూపాయలు) నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా)ను శ్రీమతి అల్లూరి వెంకట తిరుపతమ్మ, W/o.అల్లూరి రామకృష్ణ గారికి జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను గౌరవ స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.వి2-120229/2025)

5/274- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన క్రీడా ప్రాంగణముల యందు ప్రైవేటు వ్యక్తులు కాకుండా కార్పొరేషన్ వారే నడిపే విధముగా చర్యలు తీసుకోవాలని శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనపై, కౌన్సిల్ వారు నెం.CR/2024-25/129, ది.28-08-2024 నందు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన సిబ్బంది ద్వారా మాత్రమే శిక్షణ ఇవ్వవలసినదిగా తీర్మానించిన తీర్మానమును చదవడమైనది.

ప్రస్తుతము, కృష్ణలంక, రాణిగారి తోటలో విజయవాడ నగరపాలక సంస్థచే నూతనముగా నిర్మించిన జిమ్ బిల్డింగ్ నందు అధునాతన వ్యాయామ పరికరములను ఏర్పాటుచేసి స్థానిక ప్రజలకు అందుబాటులోనికి తీసుకొనిరావడమైనదని మరియు 8వ డివిజను, శ్యామ్ నగర్ నందు గల జిమ్ లో కూడా నూతన పరికరములు ఏర్పాటు చేయుట జరుగుచున్నది. విజయవాడ నగరపాలక సంస్థ క్రీడా ప్రాంగణములు అనగా ఇండోర్ స్టేడియములు, అవుట్ డోర్

స్టేడియములు, స్విమ్మింగ్ పూల్స్ నందు వ్యాయామములో శిక్షణ ఇచ్చు నిమిత్తము ఇద్దరు జిమ్ కోచ్ లను, అథ్లెటిక్ & ఫిజియోథెరపిస్టును నియమించవలసియున్నది. సదరు సిబ్బంది లేకపోవుటచే యువతకు మరియు విద్యార్థులకు పై జిమ్ ల నందు శిక్షణ ఇచ్చుటకు తీవ్ర అసౌకర్యము కలుగుచున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ క్రీడా ప్రాంగణములు అనగా ఇండోర్ స్టేడియములు, అవుట్ డోర్ స్టేడియములు, స్విమ్మింగ్ పూల్స్ వినియోగించుకొను క్రీడాకారులకు మరియు స్థానిక ప్రజలకు శిక్షణ ఇచ్చు నిమిత్తము ఇద్దరు జిమ్ కోచ్ లను నియమించి, ఒక్కొక్కరికి నెలకు రూ.15,000/-ల గౌరవ వేతనము మరియు అథ్లెటిక్ & ఫిజియోథెరపిస్టును నియమించి, నెలకు రూ.25,000/-ల గౌరవ వేతనము ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.స్పోర్ట్స్-131379/2025)

6/275- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో డబుల్ అసెస్మెంట్లు అనగా ఖాళీ స్థలము పన్ను రద్దు పరచకుండా ఇంటి పన్ను విధించిన అసెస్మెంట్స్ నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు చాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతము G.O.Ms.No.198, తేది.24-11-2020 ప్రకారం ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారం కమీషనరు గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని డబుల్ అసెస్మెంట్ల వివరములు ఈ దిగువ చూపిన విధముగా కలవు.

| Sl. No. | VLT Asst.No. | Name of the Assessee | Period | Demand due | Interest | Total | Property Tax Asst.No. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 1073236406 | విటల ఉమాదేవి, W/o.వెంకటేశ్వర రావు. | 2010-2011-1 to 2025-2026-2 | 44,040 | 62,692 | 1,06,732 | 1073184563 – Paid up to date |
| 2 | 1073236718 | యండూరు హైమవతి, W/o.సాయి మనోహర్. | 2016-2019-1 to 2025-2026-2 | 32,000 | 28,760 | 60,760 | 1073215080 – Paid up to date |
| 3 | 1073234701 | అన్నం నాగ వెంకట రత్నం, S/o.సోమరాజు. | 2017-2018-1 to 2025-2026-2 | 1,27,405 | 1,29,362 | 2,56,767m | 1073234704 – Paid up to date |
| | | | **మొత్తము** | **2,03,445** | **2,20,814** | **4,24,259** | |

కావున, వసూలుకు సాధ్యము కాని డబుల్ అసెస్మెంట్లు-2 అనగా ఖాళీ స్థలము పన్ను నుండి ఇంటి పన్నుగా మార్పు చేసినటువంటి రెండు అసెస్మెంట్లు– 1073236406, 1073236718 మరియు ఖాళీ స్థలము యొక్క డబల్ అసెస్మెంట్ నెం.10732334701 లను మరియు సంబంధిత అసెస్మెంట్ల యొక్క డిమాండును రద్దుపరచుటకు గాను స్థాయీ సంఘం వారి నిర్ణయము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.A9-120978/2025)

7/276- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్ 1-పరిధిలోని 42వ డివిజన్ కార్పొరేటర్ గారు ఆదేశాల మేరకు ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డు లోని మానవ మందిర్ రోడ్డు నుంచి అన్న క్యాంటిన్ రోడ్డు వరకు HDPE పైప్ లైన్ నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024 -25 –రేట్ల ప్రకారము రూ .22,99,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డు లోని  మానవ మందిర్ రోడ్డు నుంచి అన్న క్యాంటిన్ రోడ్డు వరకు HDPE పైప్ లైన్  నిర్మించుట. పైప్ లైన్  780.00mts | 22.99 |
| | మొత్తము | 22.99 |

పైన తెలిపిన పనికితయారు చేసిన అంచనా విలువ రూ22,99,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-119550/25)

8/277- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 44వ డివిజన్ కార్పొరేటర్ గారు ఆర్.ఆర్ నగర్ GLSR పాడైన శ్లాబు మార్చుట మరియు ఇతర రిపేర్ వర్క్ చేయవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024 -25 –రేట్ల ప్రకారమురూ .34,12,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | ఆర్ ఆర్ నగర్ GLSR పాడైన శ్లాబు మార్చుటకు  మరియు ఇతర రిపేర్ వర్క్ చేయుట. | 34.12 |
| | మొత్తము | 34.12 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.34,12,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ స్టాండింగ్ కమిటీవారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-119549/25)

9/278- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 50వ డివిజన్‌లో లంకి పాండు స్ట్రీట్ లో డోర్ నెం. 6-13/3-39 to 6-13/3-41, వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల స్థానిక నివాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, 6-13/3-39 నుండి 6-13/3-41 వరకు కొత్తగా రిటైనింగ్ వాల్ నిర్మించాల్సిందిగా స్థానిక కార్పొరేటర్  గారు వినతిని చేశారు.

ఈ మేరకు, కార్పొరేటర్ గారి సూచనల ప్రకారం సంబంధిత పనుల కొరకు అంచనాలు సిద్ధం చేయగా, SSR 2024-25 రేట్ల ఆధారంగా ఈ పనుల ఖర్చు మొత్తం రూ.23.07 లక్షలు వస్తున్నది.

| S.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 50వ డివిజన్‌లో లంకి పాండు స్ట్రీట్ లో డోర్ నెం. 6-13/3-39 to 6-13/3-41,వరకు కొత్త రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయుటకు. రిటైనింగ్ వాల్ పొడవు=20.00m,ఎత్తు=6.00m. | 23.07 |
| | మొత్తము | 23.07 |

సదరు ఖర్చును అనగా రూ.23.07 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-119751/25)

10/279 –విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 లోని 4 వ డివిజన్ నందు టవర్ లైన్ రోడ్డు లోని ఆక్రమణలు తొలగించి 15వ ఆర్థిక సంఘం నిధులతో వెట్ మిక్స్ రోడ్డు "రేగుల అనురాధ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్ నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు" వరకు నిర్మించబడినది. తదుపరి రోడ్డు పాడవకుండా తారు రోడ్డు వేయవలసిన అవసరం వుంది.

కావున ఉన్నతాధికారుల ఆదేశములు మరియు పని ఆవశ్యకత దృష్ట్యా అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No | Name of the Work | Estimate Amount of Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process to High Tension Line Road from Regula Anuradha Municipal Corporation School (APIIC Colony) to Gurunanak Colony Main Road (Besides NAC Kalyanamandapam) in 4th Division. | **49,67,000.00** |

పైన తెలిపిన పనికి అగు వ్యయం రూ.49,67,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందు వుంచడమైనది.
**(Rc.E4/121934/2025)**

11/280 - విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-11-2025 నుండి ది.30-11-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, ఫ్లోర్ లీడర్ గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాసు,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 17-01-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

దీ.27-12-2025 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
17/1/26
సెక్రటరీ i/c.
17/01/26
17.1.26

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
" కమీషనరు గారి టేబుల్ నకు.

**దీ.27-12-2025న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 270 | ధృవీకరించడమైనది. |
| 2 / 271 | పరిశీలించి తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 3 / 272 | ఆమోదించడమైనది. |
| 4 / 273 | ఆమోదించడమైనది. |
| 5 / 274 | ఆమోదించడమైనది. |
| 6 / 275 | ఆమోదించడమైనది. |
| 7 / 276 | ఆమోదించడమైనది. |
| 8 / 277 | వాయిదా వేయడమైనది. |
| 9 / 278 | ఆమోదించడమైనది. |
| 10 / 279 | ఆమోదించడమైనది. |
| 11 / 280 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

17/1/26
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.
17/01/26
17.1.26

ఎజెండా లోని 11/280 వ అంశమునకు అనుబంధం: ①

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-11-2025 నుండి 30-11-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 01-11-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-11-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 1,59,94,494 | 10,61,10,830 | 12,21,05,324 | 10,69,93,215 | 1,51,12,109 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 18,95,32,875 | 6,15,46,395 | 25,10,79,270 | 10,74,34,383 | 14,36,44,887 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-11-2025 నుండి 30-11-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 01-11-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-11-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 19 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 27,03,143 | 0 | 27,03,143 | 14,10,001 | 12,93,142 |

| 01-11-2025 నుండి 30-11-2025 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 10,95,03,115 |
| 2 | ఇతర పన్నులు | 3,11,62,836 |
| 3 | ఇతరములు | 2,69,91,274 |
| | **మొత్తం** | **16,76,57,225** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 3,96,99,417 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 29,98,702 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో-ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,41,200 |
| 4 | జీత భత్యములు | 57,16,565 |
| 5 | ఇ.ఎస్.ఐ మరియు ఇ.పి.ఫ్ చెల్లింపులు | 5,06,200 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 87,23,368 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 21,59,208 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 15,64,440 |
| 9 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 15,25,332 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 2,52,525 |
| 11 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 12 | యు సి డి సెక్షన్ "సీ" బిల్లులు | 13,000 |
| 13 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 27,79,875 |
| 14 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 24,750 |
| 15 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,04,763 |
| 16 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 9,56,134 |
| 17 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,56,422 |
| 18 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 20,000 |
| 19 | సి.సెక్షన్ "సీ" బిల్లులు | 20,000 |
| 20 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,00,140 |
| 21 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 38,228 |
| 22 | టెలిఫోన్ బిల్లులు | 1,37,273 |
| 23 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,90,91,576 |
| 24 | లుబ్రికేంట్ ఆయిల్ కొనుగోలు | 5,56,230 |
| 25 | పెట్రోల్ కొనుగోలు | 11,96,922 |
| 26 | CPS ఎంప్లాయిస్ షేర్ | 92,680 |
| 27 | GPF చెల్లింపులు | 30,00,000 |
| 28 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 18,78,565 |
| 29 | ఎస్.బి.ఐ లోన్ చెల్లింపులు | 43,00,000 |
| 30 | హడ్కో లోన్ చెల్లింపులు | 85,00,000 |
| | మొత్తము | **10,69,93,215** |

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 01-11-2025 నుండి 30-11-2025 వరకు పంపబడిన బిల్లుల వివరములు (4) | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,90,18,462 |
| 2 | హెచ్ స్ డి ఆయిల్ చెల్లింపులు | 84,15,921 |
| | **మొత్తము** | **10,74,34,383** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

24/12/25

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

24/12/25
H3 i/c

5